keratam.in
www.digital.keratam.in
# కెరటం
ఎడిటర్: వనం నాగయ్య
ఆదివారం | తెలంగాణ
సంపుటి : 01 సంచిక : 01 పేజీలు : 08
వెల : 6 /-
తేది: 15.10.2023
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ
Hyderabad, Khammam, Nalgonda, Yadadri, Suryapet, Nizamabad







# నేడు బీఆర్ఎస్ మేనిఫెస్టో

## కాంగ్రెస్ గ్యారెంటీలు, బీజేపీ హామీలను తలదన్నేలా మేనిఫెస్టో!

- ఇప్పటికే అమలవుతోన్న పథకాలు కొనసాగించే అవకాశం
- రైతులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు రూపకల్పన
- రైతాంగం, వ్యవసాయ రంగానికి పెద్దపీట
- రైతుబంధు, రైతు బీమా నగదు పెంచేకు నిర్ణయం!
- దిగువ, మధ్య తరగతి కుటుంబాలకై కొత్త పథకాలు ప్రకటించే అవకాశం
- హుస్నాబాద్ సభతో సమరశంఖారావానికి సిద్ధం

2







# నేడు తెలంగాణ కాంగ్రెస్ తొలి జాబితా



## మరో రెండ్రోజుల్లో మిగతా అభ్యర్థుల జాబితా

- స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ కీలక ప్రకటన
- గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు తీవ్ర కసరత్తు
- మూడుసార్లు సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ

హైదరాబాద్ (కెరటం న్యూస్) -అక్టోబర్ 14:

ఈ ఎన్నికల్లోనైనా గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు తీవ్ర కసరత్తు చేస్తుంది. ఇప్పటికే మూడుసార్లు సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ.. అభ్యర్థుల పేర్లను కొలిక్కి తెచ్చారు. అయితే దీనికి పార్టీ సెంట్రల్ మిగతా 2లో..






## పాకిస్తాన్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

- హిట్‌మ్యాన్, శ్రేయాస్ సూపర్బ్ ఇన్నింగ్స్
- 7 వికెట్ల తేడాతో గెలుపు
- వన్డే ప్రపంచకప్‌లో ఇండియాదే పైచేయి

2






# నేడు మేనిఫెస్టో ప్రకటించనున్న కేసీఆర్



హైదరాబాద్ (కెరటం న్యూస్)-అక్టోబర్ 14:

కాంగ్రెస్ గ్యారెంటీలు, బీజేపీ హామీలను తలదన్నేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండబోతోందంటూ ఇప్పటికే లీకులిచ్చారు కేటీఆర్. ఈసారి మేనిఫెస్టో సరికొత్తగా, ఆసక్తికరంగా ఉంటుందంటూ చెప్పుకొస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం ప్రకారం ఇప్పటికే అమలవుతోన్న పథకాలు కొనసాగించడం, వాటి పరిధిని పెంచబోతున్నట్టు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఈ నెల 15న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయిందని, సభాస్థలి వేదిక పనులు రేపటి వరకు పూర్తవుతాయన్నారు. సీఎం కేసీఆర్ సభాస్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ కు లక్ష్మీ నియోజకవర్గమని, గతంలో 2014 ,2018 రెండుసార్లు హుస్నాబాద్ నుండి కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని బహిరంగ సభ ద్వారా ప్రారంభించారని గుర్తు చేశారు. మూడోసారి హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని మహిళలకు, వికలాంగులకు ప్రత్యేకమైన గాలరీలు ఏర్పాటు చేశామని, సభలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. కాగా కేసీఆర్ అంటే జనసునామీ. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ప్రసంగాలకు మైమరిచిపోని వారు లేరు. ఆయన ప్రసంగాలకు విపక్ష నేతలే అబ్బురపరడతారు. రెండు పర్యాయాలు జనరంజక పాలన అందించిన సీఎం కేసీఆర్‌కు మాత్రమే తెలంగాణ ప్రజలకు ఏం కావాలో తెలుసని అన్ని రాజకీయ పార్టీల్లోని కొందరు నేతల అభిప్రాయం. 'మా వాళ్ల కంటే కేసీఆర్ 30-40 ఏండ్లు ముందుంటారు. కేసీఆర్‌ను పట్టుకోవటం.. అంచనా వేయటం అసాధ్యమైన విషయం. కేసీఆర్ అమ్ములపొదిలో ఉండే అస్త్రాలు, వాటికి వచ్చే జనామోదం మేము ఇప్పుడు కాదు ఉద్యమకాలం నుంచి చూస్తూనే ఉన్నాం. కేసీఆర్‌ను తట్టుకోవటం కష్టం' అని కాంగ్రెస్‌లోని తలపండిన ఓ సీనియర్ నేత ఇటీవల వారి పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనే కుండబద్దలు కొట్టారట. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాటకు కేసీఆర్ ఏ స్థాయిలో విలువ ఇచ్చి దాన్ని అమలు చేసేందుకు ఎంత వరకైనా వెళతాడని సదరునేత విశ్లేషించిన తీరుపై ఆ పార్టీలో ముసలం బయలుదేరిందని విస్తృత ప్రచారం సాగుతున్నది. సీఎం కేసీఆర్ వ్యూహాన్ని అంచనావేయటం విపక్షాలకు అంతుచిక్కదని మరోసారి స్పష్టమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాదు తొమ్మిదిన్నరేండ్ల పాలనలో చేపట్టిన విప్లవాత్మక చర్యలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చాయి. 2014, 2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈసారి ఆచరించనున్నారు.

**తెలంగాణలో రాజకీయం కాకరేపుతోంది. ఇప్పటివరకూ ఒక లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క అన్నట్టు మారిపో యింది పొలిటికల్ సీన్. ఎన్నికల షెడ్యూల్ అలా విడుదల య్యిందో లేదో ఒక్కసారిగా స్పీడ్ పెంచేశాయ్ పార్టీలు. గెలుపే లక్ష్యంగా దూకుడు రెట్టింపు చేశాయ్. కాంగ్రెస్, బీజేపీతో పోలిస్తే అధికార పార్టీ బీఆర్ఎస్సే స్పీడుమీదుంది. ఎలక్షన్ షెడ్యూల్ రాకముందు నుంచే కేటీఆర్ జిల్లాలను చుట్టేస్తుంటే, ఆదివారం నుంచి రంగంలోకి దిగుతున్నారు గులాబీ బాస్. అక్టోబర్ 15వ తేదీన బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రకటించడమే కాకుండా హుస్నాబాద్ సభతో సమరశంఖం పూరించేందుకు రెడీ అవుతున్నారు కేసీఆర్.**

ప్రచార షెడ్యూల్ ఖరారు కావటంతో బీఆర్ఎస్‌లో జోష్ నెలకొన్నది. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఎన్నికల స మరానికి సమాయత్తం చేయటంలో మంత్రుల పర్యటనలు తోడ్పాటును అందించాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రజలను పూర్తిగా బీఆర్ఎస్‌వైపు మళ్లించేందుకు కేసీఆర్ తనదైన వ్యూహంతో ఎన్నికల కదనరంగంలోకి అడుగిడబోతున్నారు. కేసీఆర్ 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చారు. కాంగ్రెస్ నేతల విషప్రచారంతో ఆయన 2018లో ప్రభుత్వాన్ని 7 నెలల ముందే రద్దు చేసి ప్రజల ముందుకు వెళ్లారు. ఎవరెన్ని చెప్పినా తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని రెండు ఎన్నికలు నిరూపించాయి. ఇప్పుడూ అదే చరిత్ర పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ సహా కాంగ్రెస్ పార్టీలోని అసలైన తెలంగాణవాదులు తమ ప్రయివేట్ చర్చల్లో విశ్లేషిస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన సరిగ్గా 15 రోజుల ముందు ప్రచారాన్ని ప్రారంభించారు. కేవలం 11 రోజుల వ్యవధిలోనే 107 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభలు నిర్వహించి రికార్డు సృష్టించారు. అలాగే 2018 ఎన్నికల సమయంలో 87 సభలు నిర్వహించారు. 2018 ఎన్నికల్లో సమయంలో ఒక రోజు (నవంబర్ 26, 2018వ తేదీన) 15 నియోజకవర్గాలను కవర్‌చేస్తూ 9 బహిరంగ సభల్లో పాల్గొని చేసిన ప్రసంగం దేశ ఎన్నికల చరిత్రలో రికార్డు సృష్టించింది. ఈ నెల 15 నుంచి సీఎం కేసీఆర్ ప్రారంభించే ఎన్నికల ప్రచారాన్ని తొలి విడతగా 17 రోజులపాటు బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. 17 రోజుల్లో 42 నియోజకవర్గాలు కవరవుతున్నాయి. ఇందులో గజ్వేల్ మినహా మిగితా 41 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభల్లో కేసీఆర్ పాల్గొనబోతున్నారు. నిన్నమొన్నటిదాకా కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన వారికి, ప్రత్యేకించి ఆయన ఆరోగ్యంపైనా ఇష్టారీతిగా మాట్లాడినవారికి ఈ షెడ్యూల్ చూసి మైండ్ బ్లాంక్ అవుతుందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. విపక్షాలు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకముందే తాము తొలి దశ ప్రచారం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

## పాకిస్తాన్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

ఇప్పటి వరకు వన్డే ప్రపంచకప్ వేదికలపై భారత్, పాకిస్తాన్ జట్లు 8 సార్లు తలపడగా.. ఎనిమిది సార్లు కూడా టీమిండియానే విజేతగా నిలిచింది. 192 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన భారత్ 30.3 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి గెలుపొందింది. ఈ వన్డే ప్రపంచకప్ లో భారత్ కు ఇది హ్యాట్రిక్ విజయం కావడం విశేషం. కెప్టెన్ రోహిత్ శర్మ (63 బంతుల్లో 86బీ 6 ఫోర్లు, 6 సిక్సర్లు) పాకిస్తాన్ పై విశ్వరూపం ప్రదర్శించాడు. శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 53 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన భారత్ కు రోహిత్ శర్మ మరోసారి శుభారంభాన్ని అందించాడు. అఫ్గానిస్తాన్ పై శతకంతో చెలరేగిన రోహిత్.. అదే ఫామ్ ను ఇక్కడ కూడా కొనసాగించాడు. డెంగ్యూ నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన శుబ్ మన్ గిల్ (16) నిరాశ పరిచాడు. అయితే 4 ఫోర్లతో ఉన్నంతసేపు పాకిస్తాన్ బౌలర్లను హడలెత్తించాడు. గిల్ అవుటైన తర్వాత కోహ్లీ (16) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. అయితే మరో ఎండ్ లో ఉన్న రోహిత్ మాత్రం పాకిస్తాన్ బౌలర్లపై విరుచుకుపడి ఆడాడు. సిక్సర్లు.. ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. ఇక మరో ఎండ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ధాటిగా ఆడాడు.దాంతో భారత్ లక్ష్యం వైపు వేగంగా సాగింది. సెంచరీ చేసేలా కనిపించిన రోహిత్ శర్మ 86 పరుగుల వద్ద అవుటయ్యాడు. అనంతరం కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ లు మ్యాచ్ ను ముగించేశారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (58 బంతుల్లో 50బీ 7 ఫోర్లు) అర్ధ సెంచరీ చేశాడు. మొహమ్మద్ రిజ్వాన్ (69 బంతుల్లో 49బీ 7 ఫోర్లు), ఇమాముల్ హక్ (38 బంతుల్లో 36బీ 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఇక భారత బౌలర్లలో బుమ్రా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, సిరాజ్ లు తలా రెండు వికెట్లు తీశారు. ఇక ఈ మ్యాచ్ లో ఒక దశలో పాకిస్తాన్ 300 పరుగులు సులభంగా చేసేలా కనిపించింది. బాబర్ ఆజమ్, మొహమ్మద్ రిజ్వాన్ లు ఆడుతున్నంత సేపు పాకిస్తాన్ బ్యాటింగ్ సాఫీగా సాగిపోయింది. అయితే ఒకే ఒక్క ఓవర్ మ్యాచ్ నే తిప్పేసింది.కుల్దీప్ యాదవ్ వేసిన 33వ ఓవర్ మ్యాచ్ నే మలుపు తిప్పింది. 33వ ఓవర్ ఆరంభానికి ముందు పాకిస్తాన్ 3 వికెట్లకు 162 పరుగులు చేసి ఉంది. అయితే 33వ ఓవర్ వేసిన కుల్దీప్ యాదవ్ డబుల్ బ్రేక్ ను అందించాడు. ఆ ఓవర్ లో ఇన్ ఫామ్ బ్యాటర్ సౌద్ షకీల్ ను ఎల్బీగా వెనక్కి పంపాడు. మొదట అంపైర్ నాటౌట్ గా ఇచ్చినా.. రివ్యూకు వెళ్లిన భారత్ సక్సెస్ అయ్యింది. అనంతరం ఇఫ్తికర్ అహ్మద్ వచ్చీరావడంతోనే ఫోర్ బాదాడు. అయితే అదే ఓవర్ ఆఖరి బంతికి ఇఫ్తికర్ అహ్మద్ ను కుల్దీప్ బౌల్డ్ చేశాడు. దాంతో పాకిస్తాన్ 4 పరుగుల వ్యవధిలో రెండు కీలక వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్ ఆఖరి బంతికి రిజ్వాన్ ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే అప్పటి వరకు వెనుకంజలో ఉన్న టీమిండియా ఒక్కసారిగా గేమ్ లోకి దూసుకొచ్చింది. సాఫీగా సాగుతున్న పాకిస్తాన్ ఇన్నింగ్స్ లో అల్లకల్లోలం జరిగిపోయింది.ఇక చివర్లో పాకిస్తాన్ బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరితర్వాత ఒకరు క్యూ కట్టారు. 33వ ఓవర్ వేసిన కుల్దీప్ యాదవ్ భారత్ కు బ్రేక్ ఇవ్వడంతో పాటు టీమిండియా విజయానికి బాటలు కూడా వేశాడు.

## బతుకమ్మ సందడి షురూ

హైదరాబాద్, కెరటం న్యూస్-అక్టోబర్14:

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఘనంగా జరుపుకొనే పండుగ సందర్భంగా తెలంగాణలో పండగ వాతావరణం నెలకొంది. ఊరూవాడ బతుకమ్మ పాటలతో సందడి నెలకొంది. ఆడబిడ్డలందరికీ ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. మన ఆడబిడ్డల ఆత్మీయ సంగమం, తెలంగాణ ఆత్మగౌరవ సంబరం బతుకమ్మ అన్నారు. ఈ నేపథ్యంలో భారత జాగృతి రూపొందించిన బతుకమ్మ పాటల ఆల్బమ్‌ను కవిత విడుదల చేశారు. మొత్తం 10 పాటలున్న ఈ ఆల్బన్ యూట్యూబ్‌లో అందుబాటులో ఉంచారు. ఇందులో ఒక పాటకు ఎమ్మెల్సీ కవిత కోరస్ ఇవ్వడం విశేషం. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రకృతి ఒడిలో పూచే పువ్వుల పండుగ ని, పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని చెప్పారు. ప్రభుత్వమే ప్రజల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని సీఎం కేసీఆర్ ప్రారంభించి కొనసాగిస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమైన పండుగలకు ప్రజలకు కానుకలు ఇచ్చి పండుగలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.





## కాంగ్రెస్ నేత పొన్నాలతో కేటీఆర్ భేటీ

### బీఆర్ఎస్‌లో చేరాలని ఆహ్వానం

- కేసీఆర్‌తో భేటీ తరవాత నిర్ణయం
- రేవంత్ తీరుతో కాంగ్రెస్ భ్రష్టు పట్టిందన్న పొన్నాల వ్యాఖ్య
- పార్టీలో చేరితే జనగామ టెక్కెట్ ఖరారంటూ ప్రచారం

హైదరాబాద్, కెరటం న్యూస్-అక్టోబర్14:



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. నేతలు.. ఆ గట్టు నుంచి ఈ గట్టుకు దాటి పోతున్నారు. తాజాగా కాంగ్రెస్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య హస్తానికి గుడ్‌బై చెప్పారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాజీనామా చేసి కొన్ని గంటలైనా గడవక ముందే బీఆర్ఎస్ పెద్దలు సంప్రదింపులు జరిపి.. కారెక్కించడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. మంత్రి కేటీఆర్ స్వయంగా పొన్నాల ఇంటికి వెళ్లి బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించారు. మంత్రి ఆహ్వానాన్ని పొన్నాల కూడా స్వాగతించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు. పొన్నాలతో భేటీ తర్వాత కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బలహీన వర్గాల బలమైన గొంతుక పొన్నాలను బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించాను. సానుకూలంగా స్పందించారు. సీఎం కేసీఆర్ సూచన మేరకే వచ్చాను. సీఎం కేసీఆర్‌ను పొన్నాల కలుస్తారు. ఈనెల 16న జనగామలో జరిగే బహిరంగ సభలో పార్టీలో చేరాలని కోరాను. సీఎంను కలిశాక ఆయనే పూర్తి వివరాలు చెబుతారు. బీఆర్ఎస్‌లో పొన్నాలకు సముచిత గౌరవం ఇస్తాం. పొన్నాలపై పీసీసీ చీఫ్ చేసిన కామెంట్స్ బాధాకరం. బలహీన వర్గాల నేత వయసులో పెద్ద అలాంటి నేతపై రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌ను ఛీదరించుకుంటున్నారు. పార్టీలు మారిన నేతనే నీతులు చెబుతున్నారు. 40 ఏళ్లు పని చేసిన నేతకు ఇలాంటి అవమానాలు జరిగితే ఆ పార్టీలో ఎలా కొనసాగుతారు. పొన్నాలను పట్టుకుని సచ్చేముందు అని చిల్లర మాటలు ఎలా మాట్లాడుతారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో భేటీ తర్వాత పొన్నాల మీడియాతో మాట్లాడుతూ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పై మండిపడ్డారు. రాజకీయాల్లో పదవులు కో-ఆర్డినేషన్ కోసం మాత్రమే. రేవంత్ లాంటి దౌర్భాగుడి గురించి నేను మాట్లాడాను. కాంగ్రెస్ పార్టీని రేవంత్ లాంటి వాళ్లు భ్రష్టు పట్టిస్తున్నారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి వచ్చాక ఆయన ఎమ్మెల్యే గా ఎందుకు గెలవలేదు?, పార్టీలో నేనొక్కడ్నే ఓటమి పాలయ్యానా?, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ భార్య ఓడిపోలేదా?, అవమానాన్ని భరించలేకే పార్టీని వీడా. బీఆర్ఎస్‌లో చేరాలని కేటీఆర్ నన్ను కోరారు. రేపు సీఎం కేసీఆర్‌ను కలిసిన తర్వాత అన్ని వివరాలు చెప్తానని పొన్నాల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. జనగామ బీఆర్ఎస్ టికెట్ పొన్నాలకు ఇవ్వొచ్చని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే బీసీ నాయకుడ్ని కలిసినట్లు పొలిటికల్‌గా చర్చ నడుస్తోంది. పొన్నాల బీసీ నాయకుడు కావడం.. పైగా రాజకీయ అనుభవం కలిగిన నేత అయి ఉండడం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశంగా భావిస్తోంది. పైగా గత కొద్ది రోజులుగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి-పల్లా రాజేశ్వర్‌రెడ్డి మధ్య సీటు పంచాయితీతో కేడర్ అయోమయానికి గురైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయానికి ఎలాంటి తలనొప్పులు వస్తాయోనని గులాబీ పార్టీ అనుమానిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి గందరగోళం లేకుండా పొన్నాలకు సీటు ఇస్తే బాగుంటుందని బీఆర్ఎస్ ఆలోచన చేస్తోంది. ఇదలా ఉంటే పొన్నాలను బీఆర్ఎస్ లోకి రావాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. మరి ఏం జరగబోతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని, రేపు సీఎంను కలిసి తర్వాత తుది నిర్ణయం ప్రకటిస్తానని పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. కేటీఆర్ వచ్చి తనను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు రావాలని కేటీఆర్ కోరారు. రేపు కేసీఆర్‌ను కలిసిన తర్వాత వివరాలు తెలియజేస్తానని తెలిపారు. రేవంత్ రెడ్డి మాటలు సిగ్గు ఉండేవారు మాట్లాడేవేనా? అని ప్రశ్నించారు. తన బ్యాక్‌గ్రౌండ్ ఏంటో రేవంత్ తెలుసుకోవాలని సూచించారు. పార్టీకి, ప్రాంతానికి చేసిన సేవలను కనుమరుగు చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలవలేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రేవంత్ తన పార్లమెంట్ పరిధిలో ఎన్ని సీట్లు గెలిచారని ప్రశ్నించారు. ఐకమత్యమే పార్టీ బలం.. ఈ విషయం రేవంత్ మర్చిపోయారు. రేవంత్ రెడ్డి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు కదా? అని పొన్నాల లక్ష్మయ్య నిలదీశారు.




## నేడు కాంగ్రెస్ తొలి జాబితా

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ, ఏఐసీసీ ఆమోదం తర్వాత అభ్యర్థుల ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదలపై స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ కీలక ప్రకటన చేశారు. నేడు తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందులో 58 మంది పేర్లతో ఫస్ట్ లిస్ట్ ఉంటుందన్నారు. మిగతా అభ్యర్థులను మరో రెండ్రోజుల్లో ఖరారు చేస్తామని పేర్కొన్నారు. గెలుపు, విధేయతకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. మరోవైపు వామపక్షాలతో పొత్తులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. పొత్తులపై రేపు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అయితే రేపు అభ్యర్థుల జాబితా విడుదల కానుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లిస్ట్‌లో ఎవరి పేర్లు ఉంటాయి.. అధిష్టానం ఎవరికి హ్యాండ్ ఇవ్వనుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు.. కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు దాదాపు ఖరారైంది. సీపీఐకి రెండు, సీపీఎంకు రెండు లెక్కన నాలుగు స్థానాలు ఇవ్వాలని సూత్రప్రాయంగా కాంగ్రెస్ అంగీకరించినట్లు సమాచారం. ఏఐసీసీ నాయకులతో, వామపక్షాల జాతీయ నాయకుల మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చలు సఫలమైనట్లు సమాచారం. అయితే వామపక్షాలు కోరుతున్న నాలుగు స్థానాలు కూడా ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉండడం, ఆ రెండు జిల్లాల్లోనే కాంగ్రెస్ కూడా బలంగా ఉండటంతో.. సీట్ల సర్దుబాటు దగ్గర తర్జన భర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. సీట్ల సర్దుబాటు కూడా రేపు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ వెల్లడించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మునుగోడు, దేవరకొండ, మిర్యాలగూడ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, పాలేరు, హుస్నాబాద్, భద్రాచలం నియోజకవర్గాల్లో తమకు నాలుగు కేటాయించాలని వామపక్షాలు కోరినట్లు తెలుస్తోంది. సీట్ల సర్దుబాటుకు సంబంధించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నియోజకవర్గాలల్లో తమకే టికెట్లు వస్తాయని.. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు విశ్వాసంతో పని చేసుకుంటూ పోతుండ డంతో.. పొత్తుల్లో ఆయా సీట్లు కేటాయించేందుకు మొదట స్థానిక నాయకత్వంతో కూడా మాట్లాడి ఒప్పించి సర్దుబాటు చేసేందుకు చొరవ చూపు తున్నట్లు తెలుస్తోంది. వామపక్షాల పొత్తు కొలిక్కి వస్తే.. ఆ రెండు జిల్లాల్లో అన్ని స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది.

# ఉప్పొంగిన అభిమానం





## సండ్ర వెంటే మేమంతా..
## సండ్రకు అడుగడుగునా బ్రహ్మరధాలు పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు

కల్లూరు, కెరటం న్యూస్

కల్లూరు మండల పరిధి ఎర్రబంజరు, బత్తులపల్లి, కప్పల బంధం, అడవి బోడే మల్లె, రాళ్ల బంజరు, లక్ష్మీపురం గ్రామాలలో శనివారం సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా సండ్ర వెంటే మేమంతా అంటూ , బ్యాండ్ మేళాలు, నృత్యాలు, కోలాటాలు నడుమ పూలవర్షంతో సండ్ర కు మహిళలు , వృద్ధులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ ,మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ , సత్తుపల్లి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా సండ్ర రావాలి, మీరే కావాలంటూ, ప్రజలు జై సండ్ర, జై కేసీఆర్ అంటూ, భారీ నినాదాలు చేస్తూ, సండ్ర వెంకటవీరయ్య కు గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామము వెళ్లిన సండ్ర కు అదే జోరు, అదే హెూరు .రోజు రోజుకు అభిమానుల్లో ఉప్పొంగుతున్న అభిమానం. అభిమానం నడుమ సండ్ర ఎన్నికల ప్రచారం ముమ్మరంగా ముందుకు దూసుకు పోతోంది అని అనడానికి ఇది ఒక గొప్ప నిదర్శనమని చెప్పవచ్చు . అనంతరం ఆయనకు గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరధాలు పడుతూ, ఏ గ్రామం వెళ్ళిన అభిమానం ఆయనను ఆదరిస్తోంది.



## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన గుడిమెట్ల రజిత

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి, మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. శనివారం తన పెద్ద కుమారుడు జి.వి.రామన్ పుట్టినరోజు సంధర్భంగా గుడిమెట్ల రజిత మరణాంతరం తన మెత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ బ్రతికి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని, చనిపోయిన తర్వాత నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, డాక్టర్ సంగీత, గుడిమెట్ల మోహనరావు, గుడిమెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జి.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)



డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, ఎన్.హెచ్.ఎం కమిషనర్ డా. గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనహిత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ ఆట,పాటలతో మహిళామణులు సందడి చేశారు. గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కంపల్లి కనకేష్, శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, ఆటో యూనియన్ నాయకులు కృష్ణ, డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగ జోగారావు, ట్రస్ట్ మేనేజర్ అంజి, ప్రభాకర్, శ్యామ్, కిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ మృతి పట్ల మల్లెల ఉషారాణి సంతాపం

భద్రాద్రి కొత్తగూడెం:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ సతీమణి పద్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఖమ్మం ఆస్పత్రి నందు తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల నిర్భయ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ న్యాయవాది మల్లెల ఉషారాణి సంతాపం తెలిపారు. బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్న శ్రీనివాస్ కి అన్ని రకాలుగా చేదోడువాదోడుగా ఉంటూ వారు ప్రజాసేవ చేయుటకు తనవంతుగా కృషి చేస్తూ వారు పేరు ప్రఖ్యాతలు పొందుటకు కృషిచేసిన పద్మ మరణం బీసీ మహిళా ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారికి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. సంతాపం తెలిపిన వారిలో నిర్భయ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి, మునిలా రాజేశ్వరి, శిరీష, సుమ, భాను ,,రేణుక ,రాణి అనూష రమ్య తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో ఘనంగా బతుకమ్మ(పూల పండుగ)సంబురాలు

### బతుకమ్మ సంబురాలలో ఆడిపాడిన ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం నగరంలో బతుకమ్మ (పూల పండుగ) సంబురాలు శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా బురహాన్ పురం 51వ డివిజన్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సంబురాలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వారి ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి పాల్గొన్నారు. అక్కడ హాజరైన మహిళలతో పాటు తెలంగాణ ఆడబిడ్డలందరికి వారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక కార్పొరేటర్ రమ ఆమె భర్త, బీఆర్ఎస్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం తదితరులతో కలిసి ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులుబతుకమ్మ సంబురాలలో ఆడిపాడారు.

## దళితుల రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ

ఖమ్మం, కెరటం న్యూస్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తి కావస్తున్నా, అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, వెనకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను వారి దరి చేరకుండా, తిరోగమన భావజాలం కలిగిన బిజెపి నేతృత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కుల పైన దాడి చేస్తుందని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలి పారు. దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలు నియం త్రించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టాలను రక్షించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత, సామాజిక సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న హైదరా బాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు అఖిల భారత స్థాయిలో పని చేస్తున్న సంఘాలన్నింటిని కల్పుకొని డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టామని, సదస్సును జయప్రదం చేయాలని కోరారు.




## ప్రవళికది ప్రభుత్వ హత్యే..

### - కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షుడు నూకల రంగారావు


### - ప్రవళిక మృతి పట్ల క్రొవ్వొత్తుల ర్యాలీ

పాల్వంచ, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన స్వర్గీయ మర్రి ప్రవల్లిక ఆత్మహత్యకు నిరసనగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు నివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురై హైదరాబాద్ శిక్షణ పొందుతున్న ప్రవల్లిక ఉరివేసుకుని చనిపోయిందని, దీనికి ప్రభుత్వం భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు పై ఎన్నో ఆశలు పెట్టుకుని తల్లితండ్రులను వదిలి శిక్షణ పొందుతున్న అనేకమంది నిరుద్యోగుల ఉసురు తీసుకుంటుందని, కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి నిరుద్యోగులు ఆగం అవ్వున్నారని, ప్రవల్లిక ఆత్మహత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత టిఎస్పీఎస్సీ నీ రద్దు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, మైనిరిటీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాసరావు, పట్టణ ఓబిసి అధ్యక్షులు చారి, యర్రంశెట్టి ముత్తయ్య, లోగానీ మురళి, చంద్రగిరి సత్యనారాయణ, తుమ్మల శివారెడ్డి, కాపా శ్రీనివాసా రావు, దేవిలాల్, సమ్మెట వెంకట అప్పారావు, ఇజ్జగాని రవిగౌడ్, జోషి, కోదురుపక శ్రీరాములు, తాళ్లూరి సత్యనారాయణ, నడికోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ బతుకమ్మ శుభాకాంక్షలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలంద రు ఆనం దోత్సాహాలతో సంతోషం గా జరుపుకోవాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఆకన్ష ఆకాంక్షించారు. పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జంగం" ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ట్రస్ట్ త్మీయ సమ్మేళనం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నేడు గుంటూరు లో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లోని జంగం కుటుంబాలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా గుంటూరు మాజీ జడ్పీ చైర్మన్ జంగం వారి ఆడబిడ్డఏకూచుపూడి విజయ, పాల్గొని మన పిల్లల్ని మంచి ఉన్నత విద్యావంతులుగా గెజిటెడ్ /గ్రూప్స్ అత్యున్నత ఉద్యోగార్థులుగా ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంత అయినా ఉన్నదని సందేశాన్నిచ్చారు. వ్యవస్థాపకులు, సభ్యులైన జంగం చెన్నకేశవరావు, కోటేశ్వరావు, డా. సుదీర్, టాన్నన్, లోకానందం, దాస్, సురేందర్,లక్ష్మణ్, సంజీవరావు, సునీల్, ప్రవీణ్ మొ గు వారు మాట్లాడుతూ మన జంగం కుటుంబాల కలయిక ఏర్పడి ఎనిమిది సం లు అయిన సందర్భముగా రెండు రాష్ట్రాల్లోని ఆర్థికంగా వెనుకబడి ఉన్న "జంగం" కుటుంబాల్లోని ఉన్నత విద్యార్థుల విద్యాభివృద్ధికి, జీవనోపాధులు కల్పన ద్వారా ఆర్థిక అభివృద్ధికి గాను "జంగం ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ట్రస్ట్" ఏర్పాటు చేయాలనీ తద్వారా మనవారికి ఆర్థిక సహాయ సేవలందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏకగ్రీవ అధ్యక్షులుగా జంగం చెన్నకేశవులు, ప్రధానకార్యదర్శి గా జంగం కోటేశ్వరరావు ఏపీ గుంటూరు, కోశాధికారిగా జంగం లక్ష్మణ్ రావు టీఎస్ ఖమ్మం, ఉపాధ్యక్షులుగా డా. జంగం సుధీర్-తెనాలి, సహా కార్యదర్శిగా జంగం ఆనంద్ ఏపీ ఎన్టీఆర్ జిల్లా, మిగిలిన 10 మంది కార్యవర్గ సభ్యులను రెండు రాష్ట్రాల్లోని పది జిల్లాలనుండి జిల్లాకొక సభ్యులు చొప్పున ఎన్నుకోవడం జరిగినది..

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

### ఏ. పెద్దన్న కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, చుంచుపల్లి

చుంచుపల్లి-కెరటం న్యూస్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. పెద్దన్న కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని, అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్ లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై కానీ తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసినా, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టా గ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

## సంబురంగా ఆరంభమైన పూల పండుగ

### ఆటపాటలతో సందడి చేసిన మహిళలు

### కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)



ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మహిళలంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కొల్లు పద్మ మాట్లాడుతూ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు పెట్టి సద్దుల బతుకమ్మతో పూర్తి అవుతుం దని తెలిపారు. ఫస్ట్ రోజు ఎంపలి చెట్లు వేసి పసుపు కుంకుమలతో పూజించి కొబ్బరికాయలు కొట్టి స్టార్ట్ చేసి ఇది మన తెలంగాణా రాష్ట్రంలో ఆడబిడ్డలు అందరూ ఎంతో ఆనందోత్సాహాలతో పూలనే పూజించే పండుగ దీంట్లో మహిళలకు మంచి ఎక్సర్సైజ్ ఆరోగ్యంతో కూడిన ప్రసాదం, ఫస్ట్ రోజు ఎంగిలిపూల బతుకమ్మ నువ్వులు బెల్లంతో ప్రసాదం, రెండో రోజు అటుకుల బతుకమ్మ అటుకులు బెల్లంతో ప్రసాదం, మూడో రోజు ముద్ద పప్పు బతుకమ్మ ముద్దపప్పు తో ప్రసాదం, నాలుగో రోజు నానబెట్టిన బతుకమ్మ నానబెట్టిన బియ్యం తో బెల్లం కలిపి ప్రసాదం, అయిదో రోజు అట్ల బతుకమ్మ అట్లు తో ప్రసాదం, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు ఏపకాయ బతుకమ్మ బియ్యం పిండి బెల్లం తో వేపకాయల్లాగ చేసి ప్రసాదం, ఎనిమిదో రోజు వెన్నముద్ద బతుకమ్మ వెన్నతో తయారు చేసిన ప్రసాదం, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి జొన్నలు పెసలు శనగలు బెల్లం కలిపి పిండి పట్టి ఆరోజు అమ్మవారికి పండ్లు పసుపు కుంకుమ లతో చీరె సారె పెట్టి పోయిరావమ్మా మళ్ళీ వచ్చే సంవత్సరం రామ్మ తల్లి మమ్మల్ని అందరినీ పసుపు కుంకుమ లతో పిల్లా పాపలతో సిరిసంపదలతో చల్లగా చూడమ్మా అంటూ గౌరమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనంపుతారు. ముత్తైదువులు ఇచ్చు కుంటినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ ప్రసాదాలు ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఈ బతుకమ్మ పండ ుగ మహిళలు అందరికీ గొప్ప వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పావని, నాగమణి, కుమారి, రేణుక, నీరజ, లావణ్య,ఉమ, సునీత,పద్మ, వసంత, మాధురి, విజయలక్ష్మి, శైలజ, జయ,గగణ, నందిని, సునీత, హరిణి, జ్యోతి, లక్ష్మి, సీతమ్మ, రజినీ, రాధిక,మమత ఆడిపాడారు.

## వైభవంగా బతకమ్మ సంబరాలు

కెరటం న్యూస్ అక్టోబర్ 13 దుమ్ముగూడెం:



తెలంగాణ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ దుమ్ముగూడెం మండలంలో శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి మొదటిరోజైన శనివారం మహిళలు గ్రామంలో బతుకమ్మను ప్రతిష్టించే ప్రదేశం వద్ద బతుకమ్మ గద్దెలను తయారు చేసి మట్టితో అలికి రంగులతో పసుపు కుంకాలు అలంకరించారు గ్రామాలలో వివిధ రకాల పూలను సేకరించి వాటిని పేర్చి తల మీద పెట్టుకుని మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ను గద్దెల వద్దకు తీసుకువచ్చి ఉంచారు బతుకు నేర్పిన బతకమ్మ ప్రతి కుటుంబంలో శు భం జరిగేలా చూడాలని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిష్టగా తొమ్మిది రోజులు పాటు ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తారు. పెద్ద నల్లబల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళలకు కానుకగా ఇచ్చిన బతుకమ్మ చీరలను ధరించి సంబరాలలో పాల్గొని ఆకర్షణగా నిలిచారు కే లక్ష్మీపురం గ్రామంలో మహిళలు కోలహాలంగా బతుకమ్మ సంబరాలను ప్రారంభించగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారాముల సన్నిధిలో ఆ గ్రామ మహిళలు బతుకమ్మ సంబరాలను వేడుకల నిర్వహించారు

## ఢిల్లీలో రాహుల్ గాంధీతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు భేటీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి రాహుల్‌తో తుమ్మల సమావేశంపార్టీలో చేరిన రోజు సమయం ఇవ్వకపోవడంతో నేడు పిలిపించుకున్న అధిష్ఠానంఅరగంట పాటు రాహుల్ గాంధీ, తుమ్మల భేటీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. తుమ్మల ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయనకు ఢిల్లీ నుంచి పిలుపువచ్చింది. కేసీ వేణుగోపాల్ పిలుపు మేరకు ఢిల్లీ చేరుకున్న ఆయన%ా% రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. పార్టీలో చేరిన తర్వాత యువనేతతో భేటీ కావడం ఇదే మొదటిసారి. ఆయన పార్టీలో చేరిన రోజు రాహుల్ గాంధీ సమయం ఇవ్వలేకపోయారు. దీంతో అధిష్ఠానం తుమ్మలను పిలిపించుకుంది. దాదాపు అరగంటసేపు రాహుల్ గాంధీ, తుమ్మల నాగేశ్వరరావులు సమావేశమయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. అలాగే తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉన్న రాజకీయ పరిస్థితులపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది.




# బీజేపి, బీఆర్ఎస్ పార్టీలను సాగనంపుదాం..

- వచ్చే ఎన్నికల్లో గెలుపోటములు శాసించేది కమ్యూనిస్టులే
- రాష్ట్రంలో కుటుంబ పార్టీకి చరమగీతం పాడాలి
- కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీల్లో ఉంటాం..
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలిచి తీరుతాం..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- పాల్వంచలో జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం

పాల్వంచ, అక్టోబర్14 (కెరటం ప్రతినిధి)

దేశ సమగ్రత, సమైఖ్యతకు విఘాతం కలిగించే బిజేపిని, ఆ బిజేపితో చికటి ఒప్పందాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ లను గద్దె దింపేందుకు ప్రజా స్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో శనివారం జరిగిన పార్టీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేసేందుకు ఆర్ఎస్ఎస్ ఆదేశాలను అనుసరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రాముని పేరు జపిస్తూ రాక్షస పాలన సాగుస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే దేశం అదోగతిపాలవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా బిజేపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని శక్తులను కలుపుకుని బిజేపిని, రాష్ట్రంలోనూ అదే తరహాలో బిఆర్ఎసు గద్దె దించేంత వరకు విశ్రమించేదే లేదన్నారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాల ధరలతో సామాన్యుడు మనుగడ సాగించే పరిస్థితి లేదని, దీనికి పాలకుల విధానాలే కారణం అన్నారు. ప్రజలను మోసం చేయడంలో, మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టడంలో కేసీఆర్ దిట్ట అని, వివిధ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను కేసీఆర్ ఘోరంగా మోసం చేశాడన్నారు. దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం, ఉద్యోగ నోటిఫికేషన్లకు కేసీఆర్ కు గడిచిన ఐదేడ్లలో గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టి ఏ పథకమూ పూర్తి స్థాయిలో అమలు చేయలేక చతికలపడిందని, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ పథకాలకు అర్హులైన పేదల నిండా మంచాడని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారారేగాని ప్రజల పక్షాన ప్రశ్నించే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఉద్యోగులను గిసపెడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయని కేసీఆర్ పాలన ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గెలుపోటములు శాసించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని, రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కలిసి పోటీ చేయబోతున్నాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు ఈ కూటమి కైవసం చేసుకొని తీరుతుందని స్పష్టం చేశారు. ఉధ్యమాల పురిటిగడ్డ అయిన భద్రాది జిల్లాకు అనేక మంది వచ్చిపోతుంటారని, కానీ నిరంతరం ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు.

అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ లు జిల్లా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు వివరించారు. కల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నరసయ్య గుత్తులు సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, కే సారయ్య, ఎస్.డి సలీం, రావులపల్లి రవి కుమార్, మున్నా లక్ష్మి కుమారి, కమటం వెంకటేశ్వరరావు, నారాటి ప్రసాద్, వై శ్రీనివాస్ రెడ్డి, రేసు ఎల్లయ్య, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్ రావు, చంద్ర నరేంద్ర, దేవరకొండ శంకర్, అకోజు సునీల్ కుమార్, ఏర్లగడ్డ భాస్కరరావు, మరియు వివిధ మండల, పట్టణ కార్యదర్శిలు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాలు జిల్లా బాధ్యులు తదితరులు హాజరయ్యారు.

# నిరుద్యోగ విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే.,

- నిరుద్యోగులపై లాఠీచార్జ్ హేయమైన చర్య.
- మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలి, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి:
- డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్

కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)



గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్ లో ప్రైవేట్ హస్టల్ లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థినీ ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటీ అభిప్రాయ పడుతుంది. రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుంది. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉంది, దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరిగుతుంటే మళ్ళీ సమయాన్ని పోడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు చెల్లించి, హస్టల్స్ లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారు,వారీ ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదు, పోన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్ ,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని డి వై ఎఫ్ ఐ ప్రశ్నిస్తుంది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డి వై ఎఫ్ ఐ డిమాండ్ చేస్తుంది. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందనీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ అన్నారు, నిరుద్యోగులకు మద్దతుగా డివైఎఫ్ఐ నిలుస్తుందని, ఆందోళనలు చేస్తామని డివైఎఫ్ఐ తెలిపింది.

# బీఎస్పీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కోసం ప్రతీ ఒక్క నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నియజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలోని వర్గ విబేధాలు, కాంగ్రెస్ లోని కుమ్ములాటలు, కమ్యూనిస్టులు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక పొత్తుల కోసం పడుతున్న ఆరాటం ఇవ్వన్నీ ప్రజలకు వివరించాలన్నారు. నాలుగున్నర ఏండ్లుగా అధికార పార్టీ ఎమ్మెల్యే,ఆయన తనయడు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అనుచరులు చేస్తున్న భూకబ్జాలు, అవినీతి, అరాచకాలపై నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న తనకు రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.అభివృద్ధి అంటే ప్రజలకు చేరువ కావాలని కానీ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిధులు అధికార పార్టీ నాయకుల జేబుల్లోకి వెళ్ళయని ఆరోపించారు.కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇవ్వాలని,ప్రజా జీవితంలో అనేక ఒత్తిడిలను తట్టుకొని నిత్యం ప్రజా పోరాటాలు చేస్తున్న తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి, జిల్లా సహాయ కార్యదర్శి చేనిగారాపు నిరంజన్ కుమార్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాస్మా ఫ్యాషన్ ప్రారంభోత్సవం

- ప్రారంభించనున్న ప్రముఖ సినీనటి ఫారియా అబ్దుల్లాహ్
- భారీగా తరలిరానున్న పాల్వంచ, కొత్తగూడెం ప్రజలు

పాల్వంచ అక్టోబర్ 14( కెరటం ప్రతినిధి)






ప్రముఖ పారిశ్రామిక ప్రాంతంగా విలసిల్లుతున్న పాల్వంచ పట్టణంతో పాటుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతానికి సరికొత్త ఫ్యాషన్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ.. వస్త్ర వ్యాపార రంగంలో దిగ్గజంగా నిలుస్తున్న కాస్మా ఫ్యాషన్స్ నూతన బ్రాంచ్ ను నేడు ప్రారంభించనున్నది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి ఫారియా అబ్దుల్లాహ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో హనుమకొండ, పరకాల, షాద్నగర్, జమ్మికుంట, భద్రాచలం, సదాశివపేట, వికారాబాద్, మహబూబాబాద్ ప్రాంతాల్లో ప్రజల మనసు గెలుచుకున్న కాస్మా ఫ్యాషన్స్ నేడు పాల్వంచలో కొలువుదీరనున్నది. అటు ఆడవారికే కాదు మగవారి అభిరుచులకు తగ్గట్టుగా చిన్నారులకు నూతన వస్త్ర ప్రపంచాన్ని కాస్మా ఫ్యాషన్స్ పరిచయం చేయనున్నది. వేలాది వెరైటీలు వందలాది నూతన వస్త్రాలతో పాల్వంచ వాసులతో పాటు పరిసర ప్రాంత ప్రజలను కాస్మా ఫ్యాషన్స్ కట్టిపడేస్తుంది. నేను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాల్వంచ పట్టణంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆశేష ప్రజానీకం తరలిరానున్నారు. అందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు నిర్వాహకులు.

# నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్, సానుభూతిపరుల అరెస్ట్

- పేలుడు పదార్థాలు స్వాధీనం
- భద్రాచలం బస్ స్టాండ్ లో అరెస్ట్ చేసిన పోలీసులు

భద్రాచలం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)




భద్రాచలం టిఎస్ఆర్టిసి బస్ స్టాండ్ లో చెకింగ్ చేయుచుండగా, 7 వ నంబరు ప్లాట్ ఫామ్ వద్ద ముగ్గురు వ్యక్తులు (3) సంచులలో ప్రేలుడు పదార్దాలు కలిగి అనుమానాస్పదంగా సంచరించుచుండగా వారిని శనివారం ఉదయం సుమారు 05.00 గంటల సమయం లో భద్రాచలం టౌన్ ఎస్.ఐ. మరియు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు కాబడిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్, సానుభూతిపరులుగా గుర్తించారు. గుంజి విజయ్, తండ్రి పేరు దాసు, నాయకుల కొత్తూరు చర్ల మండలం, బొంత నవీన్ తండ్రి వొదేలు, వంగర, భీందేవరపల్లి మండలం, హన్మకొండ జిల్లా, భూక్యా నవీన్ తండ్రి వీరు, బడితండ, నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వీరిలో గుంజి విజయ్ గత 5 సంవత్సరాలుగా నిషేదిత మావోయిస్ట్ లకు కొరియర్ గా పనిచేస్తు వారికి కావలసిన ప్రేలుడు పదార్దాలు సరఫరా చేస్తున్నాడు. బొంత నవీన్ ప్రేలుడు పదార్దాల షాప్ యజమాని. ఇతను మహబూబాద్ జిల్లా శేనిగాపురంలో తిరుమల ఏజెన్సీ పేరుతో షాప్ నడుపుతూ గతంలో ప్రేలుడు పదార్దాలను గుంజి విజయ్ కు భూక్యా నవీన్ మద్యవర్తిత్వం ద్వారా అమ్మినాడు. అట్టి వాటిని గుంజి విజయ్ నిషేదిత మావోయిస్ట్ లకు అందచేసినాడు. మళ్ళీ నిషేదిత మావోయిస్ట్ ల ఆదేశాల ప్రకారం, గుంజి విజయ్, బొంత నవీన్ మరియు భూక్యా నవీన్ లు ప్రేలుడు పదార్దాలు, నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పత్రిక ప్రకటనల ప్రతులతో మావోయిస్ట్ లను కలిసి వారికి ప్రేలుడు పదార్దాలు అప్పగించి మావోయిస్ట్ లతో ప్రేలుడు పదార్దాలు సరఫరా చేయటానికి వొప్పందం కుదుర్చుకోవటానికి ఛత్తీస్ఘడ్ అటవీ ప్రాంతానికి చర్ల మీదు గా వెళ్ళటానికి భద్రాచలం బస్ స్టాండ్ లో బస్ కోసం వేచి ఉండగా ముగ్గురిని పట్టుకొనైనది. ప్రేలుడు పదార్దాలతో పట్టుబడిన ముగ్గురి పై భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు పేలుడు పదార్థాల చట్టం, ఉపా చట్టం, ఐపీసీ ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్ట్ నకు తరలించడం జరుగుతుంది. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ విప్లవ పోరాటం పేరుతో అమాయక గిరిజనులను మావోయిస్టులు వేధిస్తున్నారు. తెలంగాణలో మావోయిస్టులు తమ ప్రాబల్యాన్ని కోల్పోయారు. నిరాశలో ఉన్నారు. మావోయిస్టుల సమావేశాల్లో పాల్గొనేందుకు అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అయితే మావోయిస్టుల దుర్బుద్ధి గురించి అమాయక గిరిజనులు తెలుసుకుని సమావేశాలకు హాజరుకావడానికి నిరాకరిస్తున్నారు. మావోయిస్టుల వేధింపులకు నిరసనగా అమాయక గిరిజనులు ఉద్యమిస్తున్నారు ఎందుకనగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల వారికి మేలు జరుగుతున్నది. తెలంగాణ-చతిస్గడ్ సరిహద్దు ప్రాంతంలో తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశంతో చత్తీస్గడ్ ప్రాంతంలోని ఆదివాసీలను మిలీషియా సభ్యులుగా, కమిటీ సభ్యులుగా నియమిస్తూ వారిచేత చట్ట వ్యతిరేక పనులను చేయిస్తున్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నాయకులు ధళసభ్యుల ఆదేశాలు పాటిస్తూ తెలంగాణ ప్రాంతంలో విధ్వంసకర చర్యలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మావోయిస్టు పార్టీ ఆదివాసీల పట్ల ఎటువంటి దాడులకు పాల్పడకుండా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ-ఛత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతంలో ప్రజలు ఎవరు కూడా భయభ్రాంతులకు బెదిరింపులకు గురై మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న బలవంతపు మీటింగ్లకు వెళ్లరాదని, పోలీసులు మీకు ఎల్లప్పుడూ మీ రక్షణ నిమిత్తం అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# మాడిశెట్టి శ్రీనివాస్ బీసీ నాయకుడికి సతివియోగం

కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)



ంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ సతీమణి పద్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఖమ్మం ఆస్పత్రి నందు తుది శ్వాస విడిచారు. మాడిశెట్టి శ్రీనివాస్ ఆధ్యాత్మిక గురువుగా హెూమా యాగాలు ఆధ్యాత్మిక క్రతువులు నిర్వహిస్తూ వృత్తిపరంగా టెక్స్టైల్స్ రంగంలో గత 50 సంవత్సరాల చరిత్ర కలిగిన మాడిశెట్టి మల్లేశం వీరి తండ్రి హౌజరీ వ్యాపారంలో పేరు ప్రఖ్యాతలు పొంది అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన శ్రీనివాస్ గారి సతీమణి భర్త కార్యక్రమాల లో బీసీ ఉద్యమాలలో భాగస్వామిగా ఉంటూ భర్తకు చేదోడుగా ఉన్న పద్మ మరణం బీసీ మహిళా ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారికి వారి కుటుంబానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తూ నివాళి అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి కోడుమూరు సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి తూముల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ శంకర్, జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాస్, బీసీ నాయకులు ఎర్రపాటి కృష్ణ పద్మ భౌతిక సందర్శించి పూలమాల అర్పించి ఘన నివాళులర్పించారు

# 'మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్' ని కొత్త సీజన్లోని ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకోండి

హైదరాబాద్, అక్టోబర్ 14(కెరటం ప్రతినిధి)

వేడుక అనేది ఏ కుటుంబానికి అయినా మదురానుభూతులను మిగులుస్తుంది. అయితే, వేడుకల సీజన్ కూడా ప్రారంభమవుతుంది. ఇప్పుడు ఆనందకరమైన, చిరస్మరణీయమైన సందర్భాలతో నిండిన సమయాల్లోకి ప్రవేశి ంచాం. చాలా జంటలకు ఇది ఒక అపురూపమైన సమయం. ప్రత్యేకంగా బంధాన్ని గౌరవించే కాలం. 'మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్' ని కొత్త సీజన్ లోని ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జంటలు అప్రయత్నంగా ఒకరిపై ఒకరు ప్రేమతో ఉంటారు. ఎందుకంటే, వారి ప్రేమ అరుదైనది, విలువైనది. మంచి, చెడు ఈ మధ్యలో ఉన్న ప్రతిదానికీ వారు ప్రేమించబడతారు. ఇది మరెవ్వరికి లేని ప్రేమ అని వారికి మాత్రమే తెలుసు.

ప్రతిదీ సరిగ్గా అనిపించినప్పుడు ఇష్టపడే భాగస్వామిని గుర్తించినప్పుడు బిగ్గరగా ఛీర్లీడర్గా ఉండాలి. ఆ సమయంలో తమ ప్లాటినం డే ఆఫ్ లవ్ను వ్యక్తం చేస్తారు.. ప్రేమ చాలా అరుదైనది, చాలా ప్రత్యేకమైనది కూడా. ఆ ప్రత్యేక క్షణాలను ప్లాటినంలో మాత్రమే గుర్తించబడుతుంది. ఇది అరుదైన, అసాధారణమైన లోహం. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అరుదైనది.







95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్లో ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకోవడం, ఒకరి విజయాలలో ఆనందించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడాన్ని ఇది సూచిస్తుంది. ప్లాటినం లవ్ బ్యాండ్స్ కొత్త కలెక్షన్ను పరిచయం చేసింది. ఆకర్షణీయమైన, విలక్షణమైన అల్లికలు, సొగసైన పంక్తులు కలిగి ఉన్న ఈ అద్భుతమైన సేకరణ కచ్చితంగా మనస్సును దోచేయనుంది. ఈ సేకరణలోని ప్రతి లవ్ బ్యాండ్ ఒక అద్భుత కళాఖండం. ఇది ఒక గాఢమైన అనుబంధం. ఇది సంతోషకరం, సవాలు చేసే క్షణాలు ఈ రెండింటినీ కలుపుతూ శాశ్వతమైన కలయిక నుంచి ఆధునిక సంబంధాల నుంచి ప్రేరణను పొందింది. ఇదే జంటలు పంచుకునే ప్రేమను అసాధారణమైనదిగా చేస్తుంది. ప్లాటినం లవ్ బ్యాండ్ల క్లిష్టమైన మడతలు, సొగసైన తిరుగుళ్లు, ఆధునిక ప్రేమను బలపరిచే లక్షణాలను సూచిస్తాయి. గౌరవం, స్నేహం ఈ అంశాలు ఆధునిక ప్రేమపై ఆధారపడిన అర్ధవంతమైన కనెక్షన్కు పునాదిని ఏర్పరుస్తాయి.

ప్లాటినం లవ్ బ్యాండ్లు నిర్వచించే క్షణాలను అనర్గళంగా సంగ్రహించడానికి జ్ఞాపకం చేసుకోవడానికి రూపొందించబడ్డాయి. అర్ధవంతమైన, పరిపూర్ణమైన వ్యక్తీకరణగా పనిచేస్తాయి. అవి నిజంగా ఒక రకమైన ప్రేమను సూచించే ఆదర్శవంతమైన గిఫ్ట్ గా చేస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రత్యేక వ్యక్తితో కలిసి భవిష్యత్తును రూపొందించుకున్నప్పుడు మీ సంబంధాన్ని మార్చే ఆ నిర్వచించే క్షణాలను గుర్తించడానికి అనువైన మార్కర్ కోసం స్కౌట్ చేస్తున్నప్పుడు, కొత్త సీజన్ కలెక్షన్ నుంచి అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్ల శ్రేణి నుంచి ఎంచుకోవడం ఉత్తమమైనదిగా అవుతుంది.

# ప్రవళిక ఆత్మహత్యపై
# రాజకీయ దుమారం

- నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం
- ఒక్క పరీక్షా సక్కగా నిర్వహించలేని సర్కార్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి
- సర్కార్ అసమర్థత బయటపడిందన్న షర్మిల
- ప్రవళిక క్యారెక్టర్‌పై ఏసిపి వ్యాఖ్యలపై రేణుక ఆగ్రహం
- రాజకీయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై కవిత ఫైర్

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**

గ్రూప్-2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. అధికార బిఆర్ఎస్ అసమర్థత కారణంగా నిరుద్యోగులు పిట్టల్లా రాలుతున్నారని పలుఉవరు నేతలు మండిపడ్డారు. ప్రవళిక ఆత్మహత్య కలచివేసిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మా ప్రవళిక మరికొంత ఆత్మస్థైర్యాన్ని కూడదీసుకోలేకపోయావా అంటూ టీపీసీసీచీఫ్ భావోద్వేగంగా ట్వీట్ చేశారు. ఎన్నో అగ్ని పరీక్షలు ఎదుర్కొని ఇంత దూరం వచ్చిన దానివి.. మరికొంత ఆత్మస్థైర్యాన్ని కూడదీసుకోలేకపోయావా.. నువ్వు కన్న కలల కోసం మరికొన్నాళ్లు వేచి ఉండలేక పోయావా? నిన్ను కన్నవారి కళ్లల్లో ఆనందం చూడాలన్న సంగతిని మరిచిపోయావా? ఎంతోమందికి దారి చూపాలనుకున్నదానివి.. ఇలా అర్ధాంతరంగా నీ ప్రయాణం ముగిస్తావా? భగవంతుడు నీ ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ.. యువతీ, యువకుల్లారా! ఆత్మహత్యలు వద్దు.. మీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు! మన భవిష్యత్తుతో చెలగాటం ఆడిన ఈ నక్కలు ఎక్కడ నక్కినా గుంజుకొచ్చి దోషులుగా నిలబెడదాం. వీళ్ళ నక్క జిత్తులను నడి రోడ్డులో నిలబెట్టి తరిమికొడదాం అంటూ రేవంత్ ట్వీట్ చేశారు. అయితే ప్రవళిక ఆత్మహత్యపై రాజకీయాలు తగవని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణలో లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ట్వీట్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? ఎంపీగా ఓడిన మీకు ఆగమేఘాలపై ఎమ్మెల్సీ పదవి ఇచ్చి భర్తీ చేయడమా!? లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాలు లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడమా!? లక్షలాది ఉద్యోగాల భర్తీ అంటే? ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేక విద్యార్థుల ఉసురుపోసుకోవడమా!? ఉత్త మాటలు? ఎదురు దాడులు కాదు? ఎన్ని లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారో, ఎన్ని లక్షల ఖాళీలు ఉన్నాయో, ఆ ఖాళీలు ఎందుకు భర్తీ చేయలేదో శ్వేతపత్రం విడుదల చేయించండంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

రేవంత్ రెడ్డి ట్విట్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కవిత కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'బతుకమ్మ చేస్తాము.. బాధను కూడా పంచుకుంటాము.. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కించపరచడం ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం... ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే సానుభూతి వ్యక్తం చేయడం పోయి రాజకీయం చేయడం మీ విధానమా అంటూ ప్రశ్నించారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం విచారకరం. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదు.. నోటిఫికేషన్లకు మోకాలడ్డుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నదే కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో ఏ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ జారీ అయినా దాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేసింది వాస్తవం కాదా? మీ కుట్రలకు బద్దలు కొట్టి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ గారిది. చివరికి గ్రూప్ -2ను వాయిదా వేయాలని మీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ బాబు అసెంబ్లీలో డిమాండ్ చేయడమే కాకుండా మీరు కూడా డిమాండ్ చేయలేదా? శవాల మీద పేలాలు ఏరుకోవడం మీకు, మీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. హత్య చేసిన వాళ్లే ఓదార్చుతున్నట్లు ఉంది మీ వ్యవహార శైలి. మీ ఆవేదన బూటకం... మీ ఆందోళన నాటకం అంటూ కవిత ట్వీట్ చేశారు. అలాగే విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్యపై వైఎస్సార్టీపీ అధినేత్ర వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉద్యోగాలు లేక ప్రవళిక లాంటి అమ్మాయి ఉరి వేసుకొని బలవన్మరనానికి పాల్పడుతుంటే.. కేసీఆర్‌ను చూసి ఓటెయ్యండని ఎలా అడుగుతున్నారు? ఉద్యోగం సాధించి వస్తానమ్మా అని పట్నం వెళ్లిన బిడ్డ విగతజీవిగా వస్తే ఆ తల్లిదండ్రుల గుండె కోత ఎలా ఉంటుందో తెలుసా మీకు. ప్రవళికది ఆత్మహత్య కాదు.. మీ సర్కార్ చేసిన హత్య. నష్ట జాతకురాలు ప్రవళిక కాదు.. అన్ని అధికారాలున్నా నిరుద్యోగుల కోసం ఏం చేయలేని పాలకులు నష్ట జాతకులు. ఉద్యోగాలకు సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వడం చేతకాలేదు.. ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించడం చేతకాలేదు. ఏం చూసి మిమ్మల్ని మళ్లీ ఎన్నుకోవాలి.. ఇంటికో ఉద్యోగం అని చెప్పి మోసం చేసినందుకా.. నిరుద్యోగ భృతి అని దొంగ హామీ ఇచ్చినందుకా.. అంగట్లో సరుకుల్లా టీఎస్పీఎస్సీ పేపర్లు అమ్ముకున్నందుకా.. పేపర్ లీకులు, పరీక్ష వాయిదాలు, కేసులు, కోర్టులు.. మీ పాలనలో నిరుద్యోగుల దుస్థితి ఇది. గద్దెనెక్కిన నాటి నుంచి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉద్యోగం లేక ప్రాణాలు తీసుకుంటున్న చెట్టంత బిడ్డలని కోల్పోతున్న ఆ తల్లిదండ్రుల ఉసురు మీకు, మీ సర్కార్‌కు తగలక మానదు అంటూ షర్మిల ట్వీట్ చేశారు. ఇదిలావుంటే చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి ప్రవళిక క్యారెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక క్యారెక్టర్‌పై జరుగుతున్న దుష్ప్రచారంపై రేణుక చౌదరి మండిపడ్డారు. ప్రవళిక క్యారెక్టర్‌పై జరుగుతున్న



దుష్ప్రచారంపై ఏసీపీ యాదగిరిని తీవ్రంగా హెచ్చరించారు. శనివారం నాడు రేణుకాచౌదరి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ. ప్రవళిక మృతి పట్ల చెత్తగా మాట్లాడిన పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థి క్యారెక్టర్‌పై పోలీసులు దుష్ప్రచారం చేస్తున్నారు. సీతమ్మ నుంచి ఇప్పటిదాక అమ్మాయిలకు శీల పరీక్ష తప్పడం లేదు. ఏసీపీ క్షమాపణ చెప్పకపోతే పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నా చేస్తా అని హెచ్చరించారు. సూసైడ్ లెటర్‌లో గ్రూపు 2 రద్దుతోనే చనిపోయిందని రాసిన అమ్మాయిపై అభాండాలు వేస్తున్నారని రేణుకా చౌదరి మండిపడ్డారు. విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య చాలా బాధాకరమని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రవళికది ఆత్మహత్య కాదు అని.. ఇది ప్రభుత్వ హత్య అని వ్యాఖ్యలు చేశారు. రెండు సార్లు గ్రూప్ పరీక్షలు వాయిదా పడడం వల్ల ఆమె ఆత్మహత్య చేసుకుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు చేతులెత్తి మొక్కుతున్నా. మీరు ధైర్యంగా ఉండండి. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది. స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తాం. కాంగ్రెస్ పార్టీపై నోటికొచ్చినట్టు మాట్లాడే కేటీఆర్ ప్రవళిక ఆత్మహత్యపై ట్విట్టర్లో స్పందించాలి. తమ పొరపాటుతోనే పరీక్ష జరపలేకపోయామని ఒప్పుకుంటూ విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రాణాలు తీసిన మేనరిక సంబంధం

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**

పిల్లల కోసం తల్లిదండ్రులు ప్రాణాలు ఇస్తారు. ఇంకా చెప్పాలంటే.. ప్రాణం కంటే ఎక్కువగా వారిని అల్లారు ముద్దుగా పెంచుకుంటారు. గర్భంలో పిండంగా ఉన్నప్పటి నుంచే కంటికి రెప్పలా కాచుకుంటూ.. జాగ్రత్తగా కని, పెంచి పెద్ద చేస్తుంది మాతృమూర్తి. మరి అలాంటి తల్లే పిల్లల ప్రాణాలు తీసి, తానూ ఆత్మహత్య చేసుకుందంటే.. అందుకు కారణం బలమైనదే అవుతుంది. హైదరాబాద్.. బోరబండలో జరిగిన విషాద ఘటన.. మేనరిక సంబంధాలపై చర్చకు తెరతీసింది. బోరబండ.. రాజ్ నగర్‌లో 34 ఏళ్ల జ్యోతి... పెద్దలు కుదిర్చిన మేనరిక సంబంధం చేసుకోవడమే తప్పైపోయిందని నిపుణులు అంటున్నారు. ఆమె తన సొంత బావ, కాంట్రాక్టర్ అయిన విజయ్‌ని పెళ్లి చేసుకుంది. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. వారికి ఆర్థిక సమస్యలు కూడా లేవు. నాలుగేళ్ల అర్జున్, రెండేళ్ల ఆదిత్యతో ఆ కుటుంబం ఆనందంగా ఉండేదే.. కానీ విధి వారిని వంచించింది. విషాదంలో ముంచేసింది. ఇద్దరు పిల్లల్లో పెద్దబ్బాయికి బుద్ధిమాంద్యం, మాటలు రాలేదు, చిన్న పిల్లాడికి అంగవైకల్యం, నడవలేని పరిస్థితి. పిల్లల కోసం ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. చికిత్స అందిస్తున్నా, ఫలితం కనిపించట్లేదు.ఇదంతా మేనరికం వల్లే వచ్చిందని అర్థమైంది. కానీ ఏమీ చెయ్యలేని పరిస్థితిలో రోజూ దిగులు చెందుతూ ఉండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంట్లో చిన్నగా మనస్పర్థలు మొదలై.. రాన్రానూ అవి ఎక్కువయ్యాయి. తాజాగా జ్యోతి మామ ఆమెతో గొడవపడ్డాడు. ఆ ఘటన ఆమెను తీవ్రంగా కలచివేసింది.

# ఖమ్మం కాంగ్రెస్‌లో
# కీలక పరిణామాలు?

## పాలేరు నుంచి పొంగులేటి, ఖమ్మం నుంచి తుమ్మల బరిలోకి!

## ఇద్దరినీ ఒప్పించే పనిలో కాంగ్రెస్ అధిష్టానం

**కెరటం న్యూస్, ఖమ్మం-అక్టోబర్14:**

ఖమ్మం రాజకీయమంతా ఆ ఇద్దరి చుట్టే తిరుగు తోంది. కొన్నిరోజుల తేడాతో ఆ ఇద్దరు సీనియర్లు కండువా మార్చారు. అధికార పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లోకొచ్చారు. ఖమ్మంలో కాంగ్రెస్ సమీకరణా ల్లో కీలకంగా మారిన ఆ ఇద్దరూ ఇప్పుడు సీట్లు మార్చుకుంటున్నారు. అవును..వాళ్లకిష్టమై మార్చుకో వడం లేదు. పార్టీ అధినాయకత్వం అన్ని లెక్కలూ వేసుకుంది. ఆ ఇద్దరినీ ఒప్పించింది. అగ్రనేతలే స్వయంగా చెప్పటంతో పార్టీ ప్రతిపాదనకు ఒప్పుకు న్నారు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరునుంచి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. ఇదీ కాంగ్రెస్ తాజా ప్రతిపాదన. పాలేరు నుంచి తుమ్మల, ఖమ్మంనుంచి పొంగులేటి పోటీ చేస్తారనుకుంటే ఒక్కసారిగా మారిపోయింది ఈక్వేషన్. పాలేరు సీటుకోసం మొదట్నించీ పట్టుబడు తూ వచ్చారు తుమ్మల నాగేశ్వరరావు. కాంగ్రెస్‌లో షర్మిల పార్టీ విలీనం విషయంలోనూ ఆ సీటు దగ్గరే పీటముడి పడింది. ఒకప్పుడు మంత్రిగా తాను ప్రాతి నిధ్యం వహించిన పాలేరు ప్రజల రుణం తీర్చుకో వాలన్నది తుమ్మల టార్గెట్. అక్కడ ఆయనకు కొన్ని లక్ష్యాలున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికే బీఆర్ఎస్ టికెట్ ఇవ్వటంతో.. తుమ్మల అసంతృప్తికి





గురయ్యారు. చివరికి కాంగ్రెస్‌లో చేరారు. పాలేరు టికెట్ హామీతోనే ఆయన కాంగ్రెస్‌లోకొచ్చారన్న ప్రచారం ఉంది. దానికి తగ్గట్లే అక్కడినుంచే ఆయన పోటీ చేస్తారన్న సంకేతాలొచ్చా యి. కానీ ఈలోపే కాంగ్రెస్ నాయకత్వం ఆయన్ని ఖమ్మంనుంచి పోటీకి దించాలని డిసైడైంది. కాంగ్రెస్‌లో చేరిన మరో కీలక నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మొదట కొత్తగూడెంనుంచి పోటీ చేయాలనుకున్నారు. కానీ లెఫ్ట్ పార్టీలతో పొత్తుతో అక్కడ సాధ్యమయ్యేలా లేకపోవటంతో పాలేరుపై గురిపెట్టారు. దీంతో పాలేరు విషయంలో తుమ్మల-పొంగులేటి మధ్య క్లాష్ తప్పదనుకున్నారు. కానీ ఇద్దరితో కాంగ్రెస్ పెద్దలు మాట్లాడి తుమ్మలకే పాలేరు వదిలేసేలా పొంగులేటిని ఒప్పించారన్న ప్రచారం జరిగింది. దీంతో ఖమ్మంనుంచి పోటీకి పొంగులేటి కూడా మానసికంగా సిద్ధపడ్డారు. కానీ టికెట్ల ప్రకటనకు ముందు పార్టీ అగ్రనా యకత్వం ఆలోచనతో సమీకరణా లు మారిపోయాయి. పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డే సరైన అభ్యర్థి అన్న నిర్ణయానికొ చ్చిందట కాంగ్రె స్ హైకమాండ్. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఒకే ఒక సీటొచ్చిన ఖమ్మం జిల్లా లో క్వీన్‌స్వీప్ చేయాలన్న టార్గెట్‌తో ఉంది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ గెలుచుకున్న ఆ ఒక్క సీటు చుట్టే కాంగ్రెస్‌లో చర్చ జరిగింది. అధికార పార్టీకి అవకాశం ఇవ్వొద్దన్న వ్యూహంతోనే తుమ్మల, పొంగులేటి సీట్లు మార్చేయాలన్న నిర్ణయం జరిగిందంటున్నారు. పొంగులేటిని ఖమ్మంలో దించితే కీలక సామాజికవర్గం ఓట్లు బీఆర్ఎస్‌కి అనుకూలంగా పోలరైజ్ అవుతాయని కాంగ్రెస్ అనుమానించింది. అందుకే మంత్రి పువ్వాడపై అదే సామాజికవర్గానికి చెందని తుమ్మలనే బలమైన అభ్యర్థి అవుతారని భావించింది. తుమ్మల బరిలో ఉంటే కచ్చితంగా గెలిచే అవకాశం ఉందన్న అంచనాకొచ్చిందట కాంగ్రెస్ పార్టీ. పాలేరు రెడ్ల ప్రాబల్యమున్న నియోజకవర్గం కావటంతో ఆ వర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై తుమ్మలకంటే పొంగులేటి గట్టి పోటీ ఇస్తారని లెక్కలేసుకుంది కాంగ్రెస్. ఆ నియోజకవర్గంలో తుమ్మలకున్న బలం పార్టీకి ఎలాగూ కలిసొస్తుంది. దీంతో పాలేరులో కూడా బీఆర్ఎస్‌కి గట్టి చెక్ పెట్టొచ్చన్న వ్యూహంతో పార్టీ ఉంది. పైగా 2018 ఎన్నికల్లో అది కాంగ్రెస్ గెలిచిన సీటే కావటంతో అన్నీ అనుకూలిస్తాయని అంచనా వేసుకుంటోంది కాంగ్రెస్ అగ్రనాయకత్వం. పాలేరుకు పొంగులేటి, ఖమ్మంకి తుమ్మల నాగేశ్వరరావుని సెట్ చేయటంతో కొత్తగూడెంలో సీపీఐకి లైన్ క్లియరైనట్లే కనిపిస్తోంది. పాలేరు నుంచి పోటీ విషయంలో పట్టుదలతో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకత్వ ప్రతిపాదనకు ఒప్పుకున్నారా అన్న చర్చ జరుగుతోంది. అయితే స్వయంగా అగ్రనేతలే జోక్యం చేసుకోవటంతో ఖమ్మం నేతలిద్దరూ ఓకే చెప్పారని సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలుసుకున్నారు తుమ్మల. రాహుల్ ద్వారానే తుమ్మలని కాంగ్రెస్ నాయకత్వం ఒప్పించిందంటున్నారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడతో తలపడేందుకు బలమైన కమ్మ అభ్యర్థి అవసరమని, తుమ్మల రూపంలో ఆ లోటు తీరిందనుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. కమ్మ సామాజికవర్గంతో పాటు తండ్రి కమ్యూనిస్టుపార్టీ నేపథ్యం పువ్వాడకు కలిసొస్తున్నాయి. దాన్ని బ్రేక్ చేయాలంటే తుమ్మల నాగేశ్వరరావుతోనే సాధ్యమనుకుంది కాంగ్రెస్. అందుకే పాలేరుపై పట్టుదలగా ఉన్నా.. కాంగ్రెస్ పెద్దల మాటకాదనలేక ఖమ్మంలో పువ్వాడ మీద తొడగొట్టబోతున్నారు తుమ్మల.

## కాంగ్రెస్ అట్టర్‌ప్లాప్ అవుతుంది

- పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి
- మొదటి నుండి ఆయన గుణం అదే..
- డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి
- రేవంత్‌రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి తీవ్ర విమర్శలు

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర స్థాయి లో విమర్శలు చేశారు. జనగామ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అట్టర్‌ప్లాప్ అవుతుందని అన్నారు. పైసలకు అమ్ముడు పోయే వ్యక్తి రేవంత్ రెడ్డి అని మొదటి నుండి ఆయన గుణం అదేనని తెలిపారు. డబ్బులకు టికెట్లు అమ్ముకునే వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. అలాంటిది కేటీ ఆర్ బాత్‌రూంలు కడిగేదని అంటావా అని మండిపడ్డారు. గోడల మీద రాతలు రాసు కొనే బ్రతుకు నీది అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. సంవత్సరానికి ఒక పార్టీ మారే వ్యక్తివి నీవు అని మంత్రి ఎర్రబెల్లి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండంగల్ లో చిత్తుచిత్తు గా ఓడిస్తే, మల్కాజ్గిరి నుండి పోటీ చేశావని దమ్ముంటే రంగారెడ్డి నుండి పోటీ చేయ మన్నారు. నువ్వు రెండు సార్లు, పొన్నాల రెండు సార్లు ఓడిపోయారు.. కానీ పొన్నాల కు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్య క్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించినప్పటి నుండి ఘోరంగా పడిపోతుందని ఆరోపించారు. ఈ నెల 15న బీఆర్ఎస్ పార్టీ మ్యానిపెస్టో విడుదల అవుతుందని మంత్రి ఎర్రబెల్లి తెలి పారు. ఆ తర్వాత కాంగ్రెస్ మొత్తం పడిపోతుందని విమర్శించారు. సీనియర్ నాయ కులు పొన్నాలను పార్టీ నుండి దూరం కొట్టడమే కాక నీచమైన మాటలు మాట్లాడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టకాలంలోనూ పదేళ్లు పార్టీ ని పట్టుకొని ఉన్న వ్యక్తి పొన్నాల అన్నారు. అలాంటి వ్యక్తిని తిట్టడం బాధాకరమని నువ్వు మధ్యలో వచ్చావ్, దందాలు చేసే బ్రోకర్‌వని విమర్శలు గుప్పించారు.

## దమ్ముంటే ప్రజాక్షేత్రంలో పోరాడాలి

- రేగా కాంతారావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఘాటు వ్యాఖ్యలు
- పరుష పదజాలంతో తీవ్ర విమర్శలు

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతా రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం వీరయ్య విరుచుకుపడ్డారు. తనని దసరా బుల్లోడు సంక్రాంతి గంగిరెద్దుగా అభివర్ణించడంతో పరుష పదజాలంతో ప్రశ్నించారు.రేగా కాంతారావు నువ్వు గెలిచింది ఎక్కడా.. కాంగ్రెస్ పార్టీలో గెలిచి డబ్బులకి అమ్ముడుపోయిన నువ్వా నన్ను విమర్శించేదంటూ మండిపడ్డారు. నీకు సిగ్గు లజ్జ ఉంటే ప్రజాక్షేత్రంలో పోరాడాలని అన్నారు. భద్రాచలానికి నువ్వు కానీ, నీ ముఖ్య మంత్రి గాని, నీ పార్టీ గాని ఏం చేశారని ప్రశ్నించారు. ఐదు పంచాయతీల విషయం లో ఏం పోరాడారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ పై కూడా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక మంత్రివైనా నువ్వు కేవలం నీ నియోజకవరా నికి మాత్రమే నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుంటున్నారని వీరయ్య ఆరోపించా రు. భద్రాచలం గాలికి వదిలేసిన మీరు ఏ మొహం పెట్టుకొని భద్రాచలం వస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా తెల్లం వెంకటరమణ ప్రశ్నిస్తూ.. గత ఎన్నికల్లో ఓడిపోయిన మీరు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఒక్కసారైనా ముఖ్యమంత్రిని కలిసి నిధులు ఏమైనా అడిగారా అని ప్రశ్నించారు. రేగా కాంతారావు ఏమాత్రం సిగ్గు లేకుండా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని పోదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనని.. రేపు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. అప్పుడు నీ అక్రమ సంపాదన, భూదందాల సంగతి చూస్తామని తెలిపారు. తాను పుట్టింది కాంగ్రెస్ పార్టీలోనని, చచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీలోనే.. రోజుకొక పార్టీ కండువా మార్చే మీరా నన్ను విమర్శించేది అని దుయ్యబట్టారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నాయకుడుగా నిలబడింది తాను మాత్రమేనని పోదెం వీరయ్య అన్నారు. కేసీఆర్ డబ్బులకి కక్కుర్తి పడి పార్టీ మారింది రేగా కాంతారావు, రోజుకు ఒక పార్టీ మారే వ్యక్తి తెల్ల వెంకట్రావు.. వీరు నన్ను ఓడిస్తారా వాళ్లకి డబ్బుంటే నాకు ప్రజాబలం ఉందని పోదెం వీరయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## బస్సు బ్రేకులు ఫెయిల్..

- తప్పిన ప్రమాదం.. ప్రయాణికులు సురక్షితం

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**

హైదరాబాద్ లోని బంజారాహి ల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం తప్పింది. కోటి నుండి పటాన్ చెరువు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. సరిగ్గా కేబీఆర్ పార్క్ వద్దకు రాగానే గమ నించిన డ్రైవర్ చాకచక్యంగా.. ఎవరికి హాని కలగకుండా పార్క్ వైపు ఉన్న ఫుట్?పాత్ పై బస్సును ఆపాడు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారుగా 45 మంది ప్రయాణి కులు ఉన్నట్లు బస్సు డ్రైవర్ వెంకటేష్ గౌడ్ తెలిపాడు. ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ అయ్యాయన్న విషయాన్ని గమనించి ప్రాణపాయం నుంచి తప్పించగలిగాడు. దీంతో డ్రైవర్ వెంకటేష్ గౌడ్ సమయస్ఫూర్తిని పలువురు ప్రయాణికులు అభినందించారు.

## కాంగ్రెస్‌లో బీసీలకు న్యాయం జరగట్లేదు

- పొన్నాల రాజీనామాపై దానం నాగేందర్

**కెరటం న్యూస్, హైదరాబాద్-అక్టోబర్14:**


కాంగ్రెస్ పార్టీలో బీసీలకు విలువ లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్ అయ్యారు. పార్టీలో బీసీలకు న్యా యం జరగడం లేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీకి మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేయడంపై దానం నాగేందర్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల ఓట్లు కావాలి గానీ వారికి సీట్లు మాత్రం ఇవ్వరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో తనకు కూడా అవమానం జరిగిందని.. అందుకే ఆ పార్టీని వీడి బీఆర్ ఎస్‌లో చేరినట్లు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీ సీనియర్ నాయ కుడు పొన్నాల లక్ష్మయ్య రాజీనామాతో కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. తెలం గాణ అసెంబ్లీకి ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ నిర్వహించి.. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## సిద్ధిపేటలో విషాదం

- నీటిలోకి దిగి ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు గల్లంతు

**కెరటం న్యూస్, సిద్దిపేట-అక్టోబర్14:**

సరదాగా, ఆనందంతో పండగ జరు పుకోవాల్సిన సమయంలో తీవ్ర విషాదం నింపింది. బతుకమ్మ పండగ 9 తొమ్మిది రోజుల పాటు ఆడి చెరువులో వేయడం ఆనవాయితీ. అయితే అందులో భాగంగానే ఊరి చెరువులో వ్యర్థ పదార్థాలు, చెత్తను తొలగించేందుకు నీటిలో దిగి ముగ్గురు పారి శుద్ధ్య కార్మికులు గల్లంతు అయ్యారు. ఈ విషాద ఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటన తెలిసిన అనంతరం స్థాని కులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని స్థానికులు సాయంతో ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. అయితే చెరువులోకి దిగిన ది బాబు, భారతి, యాదమ్మగా గుర్తించారు. అందులో ఇద్దరి మృతదేహాలు లభ్యం కాగా.. యాదమ్మ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా.. ఆమే మృతదేహం కూడా లభ్యమైంది. ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.




# భగవంత్ కేసరికి సెన్సార్ పూర్తి

## బాలయ్య ఫ్యాన్స్‌కు ఇక పూనకమేనంటూ హల్‌చల్..

**మరో ఐదు రోజుల్లో** ఈ పాటికి నేలకొండ భగవంత్ కేసరి అరాచకం గురించి మాట్లాడుకుంటాం. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొల్పాయి. ముందు నుంచి అనీల్ రావిపూడి దర్శకుడు కాబట్టి విజిల్స్ వేయించే డైలాగ్స్, గూస్‌బంప్స్ తెప్పించే సీన్లు గట్రా ఉండవేమో అని అందరిలో చిన్న డౌట్ ఉండేది. కానీ టీజర్, ట్రైలర్‌లు రిలీజయ్యాక.. అసలు సిసలైన బాలయ్య మాస్‌ను ఈ సినిమాలో చూడబోతున్నాం అని ఓ క్లారిటీ వచ్చేసింది. బీ, సీ సెంటర్‌ల ఆడియెన్స్ ఏవేవి కోరుకుంటో అవి ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు స్పష్టం అయింది. మరీ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను సైతం రప్పించే కంటెంట్ ఈ సినిమాలో ఉందని అనీల్ హింట్ ఇచ్చేశాడు. తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. అంతేకాకుండా సినిమా చూసిన తర్వాత సెన్సార్ వాళ్లు సినిమా బాగుందని టీమ్‌ను అప్రిషియేట్ చేసిందట. ఈ సినిమాలో ఇంటర్వెల్ సీన్ అరాచకమట. మరీ ముఖ్యంగా బాలయ్య స్క్రీన్ ప్రజెన్స్‌కు థమన్ పూనకాలు తెచ్చే రేంజ్‌లో మ్యూజిక్ ఇచ్చాడట ఇంటర్వెల్ సీన్‌కు సీట్‌లలో ఒక్కరు కూడా కూర్చోరని.. థియేటర్‌లు దద్దరిల్లిపోతాయని సెన్సార్ టాక్. ఇక ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తామట. ఇక ఈ సెన్సార్ రిపోర్ట్‌తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగాయి. ఇక ఈ సినిమా బిజినెస్ ఓ రేంజ్‌లో జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు సుమారుగా రూ.60 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుగుతుందని తెలుస్తుంది. ఇక రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలుపుకుంటే మరో రూ. 20 కోట్లు ఈజీగా బిజినెస్ జరుగుతుందట. మొత్తంగా చూసుకుంటే బాలయ్య కెరీర్‌లోనే అత్యధికంగా రూ.80 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటుందట. ఇది బాలయ్య కెరీర్‌లో ఆల్‌టైమ్ రికార్డు. పోటీగా లియో, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలున్నా ఈ రేంజ్‌లో బాలయ్య సినిమాకు బిజినెస్ జరుగుతుందంటే మాములు విషయం కాదు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. శ్రీలీల కీలక పాత్ర చేస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాన్ను ÷న్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు.



# నయన్ ఫొటోషూట్.. మ్యాగజైన్ కోసం అందాల ఆరబోత

**దక్షిణాదిలోని కథానాయికల్లో** అగ్ర హీరోయిన్‌గా రాణిస్తున్న నయనతార తాజాగా ఓ మ్యాగ్‌జైన్ కోసం గ్లామర్ ఫొటో షూట్ నిర్వహించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నయనతార తమిళంలో నటించిన 'ఇరైవన్', బాలీవుడ్‌లో 'జవాన్' చిత్రాలు మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా 'జవాన్' కలెక్షన్లు బాలీవుడ్‌లో పాత రికార్డులను తిరగరాశాయి. ప్రస్తుతం ఆమె 'టెస్ట్' అనే మూవీతో తన 75వ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలావుండగా నయనతార తన సినీ కెరీర్ ఆరంభంలో 'బిల్లా' వంటి చిత్రాల్లో ఫుల్ ఎక్స్‌పోజింగ్ చేస్తూ నటించారు. ఆ తర్వాత ఆమె ఎక్స్‌పోజింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు ప్రాధాన్యం ఇస్తూ.. తన ఇమేజ్‌ను పెంచుకుంటూ వచ్చారు. ఎవరైనా హీరో సరసన నటించినప్పటికీ.. హుందా అయిన పాత్రలనే ఆమె చేస్తోంది. కానీ ఇప్పుడు ఆమె మనసు మార్చుకుందనేలా కోలీవుడ్ ప్రేక్షకులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు బాలీవుడ్‌లో స్థిరపడాలనే ఆశ ఉందనే విధంగా కోలీవుడ్ మీడియా సైతం వార్తలు రాస్తుండటం విశేషం. 'జవాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌తో బాలీవుడ్‌లో స్థిరపడేందుకు నయనతార ప్రయత్నాలు మొదలెట్టిందని.. అందుకే మళ్లీ ఎక్స్‌పోజింగ్ వైపు మొగ్గు చూపుతుందనే కామెంట్స్ నయనతారపై వినిపిస్తున్నాయి. ఆమెపై ఇలాంటి వార్తలు రావడానికి కారణం.. తాజాగా బాలీవుడ్‌కి చెందిన ఓ మ్యాగ్‌జైన్ కవర్ పేజీ కోసం నిర్వహించిన ఫొటోషూటే. ఈ ఫొటోషూట్‌లో ఆమె గ్లామర్‌ని ఒలకబోసింది. బాలీవుడ్ ప్రేక్షకులను ఆకర్షించాలనే ఇలా నయనతార ఎక్స్‌పోజింగ్‌కు దిగిందనేలా.. ఈ ఫొటోలను షేర్ చేస్తూ నెటిజన్లు కూడా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నయనతారకు చెందిన ఈ ఫొటోలు టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. మరి నిజంగా ఆమె బాలీవుడ్‌లో స్థిరపడేందుకే ఇలా చేసి ఉంటుందా? అనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది.



# టైగర్ నాగేశ్వరరావుకు భారీ స్పందన

**టాలీవుడ్ మాస్ మహారాజ** రవితేజ తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావు. 1970లో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా చలామణిలో ఉన్న టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ ఆధారంగా ఈ మూవీ తెరకెక్కుతోంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ నుంచి బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ టైగర్ నాగేశ్వర రావు స్పెషల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంఛ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా బధిరుల కోసం ఈ మూవీని ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో 65 స్క్రీన్స్‌లో విడుదల చేస్తునట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఇలాంటి ఫీట్ చేసిన తొలి తెలుగు సినిమాగా అత్యంత అరుదైన రికార్డును టైగర్ నాగేశ్వర రావు ఖాతాలో వేసుకుంది. ఇక టైగర్ నాగేశ్వర రావు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడా అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్లు మేకర్స్ తెలిపారు.

